News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :280 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 24, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి
# ఎవరు..?

- మహాయుతికి మ్యాజిక్ ఫిగర్
- 125 స్థానాల్లో కమలం విజయం
- మ్యాజిక్ ఫిగర్ స్థానాలు 145
- శివసేన షిండే వర్గానికి 56
- అజిత్ పవార్ ఎన్సీపీకి 37
- దేవేంద్ర ఫడ్నవిస్ కే చాన్స్ అంటున్న బీజేపీ నేతలు
- మోదీ డిసైడ్ చేస్తారంటున్న సీఎం షిండే
- నేను రేసులో ఉన్నానంటున్న అజిత్ పవార్
- సమిష్టిగానే ఉంటే సేఫ్ అంటున్న ఫడ్నవీస్

వివరాలు 2లో..




హైదరాబాద్/ముంబై: మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయం సాధించింది. బీజేపీ అత్యధిక స్థానాలు సాధించిన పార్టీగా అవతరించబోతోంది. మొత్తం 145 స్థానాలు మ్యాజిక్ ఫిగర్ కాగా బీజేపీ 125 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. ప్రస్తుత సీఎం ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన (షిండే) పార్టీకి 56 స్థానాల్లో విజయం సాధించింది. అదే కూటమిలోని మరో పార్టీ ఎన్సీపీ (అజిత్ పవార్) 38 సీట్లు సాధించింది. అయితే మూడు పార్టీలు కలిసి విజయం సాధించినందున ఏ పార్టీకి సీఎం పదవి దక్కుతుందనే చర్చ మొదలైంది.దీనిపై ప్రస్తుత సీఎం ఏక్ నాథ్ షిండే స్పందించారు. సీఎం ఎవరనేది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా కలిసి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఇదిలా ఉండగా మరో వైపు అజిత్ పవార్ కూడా



# రైతు సదస్సును మూడు రోజులు నిర్వహించండి

- నా సొంత నియోజకవర్గ ప్రజల్ని నేనెందుకు ఇబ్బంది పెడతాను?: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదు... ఇండస్ట్రియల్ కారిడార్ అన్న సీఎం
- నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని వెల్లడి
- భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని హామీ

వివరాలు 2లో..

నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతాను అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వెల్లడించారు. లగచర్ల ఘటనపై నేడు వామపక్ష పార్టీల ప్రతినిధుల బృందం సీఎంకు వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గంలో యువతీయువకులకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమన్నారు. అక్కడ కాలుష్య రహిత పరిశ్రమలనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం పెంపును కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.భూసేకరణ నేపథ్యంలో గురువారం నాడు వామపక్ష పార్టీల నేతలు వికారాబాద్ జిల్లా లగచర్ల, రోటితండాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకు వెళ్లారు.

## వైసీపీకి మరో భారీ షాక్... పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా



- వైసీపీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ వెంకటరమణ
- రాజీనామా లేఖను మండలి ఛైర్మన్ కు పంపిన వెంకటరమణ
- ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన పలువురు నేతలు

వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీలో మళ్లీ వర్షాలు

- ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఈ నెల 25 నాటికి వాయుగుండంగా మారే అవకాశం
- ఏపీలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

వివరాలు 2లో..





## మహారాష్ట్రలో బీజేపీ విజయం..
# 'మహా' సంబురం
### పటాకులు కాల్చిన బీజేపీ
### స్వీట్లు పంచిన ఎన్సీపీ
### డ్యాన్సు చేసిన సీఎం షిండే

ముంబై: మహారాష్ట్రలో బీజేపీ విజయం సాధించడంతో మహాయుతి కూటమి ఉత్సవాల్లో మునిగి తేలుతోంది. బీజేపీ కార్యకర్తలు స్వీట్లు పంచి పటాకులు కాల్చి సంబరాలు చేశారు. బ్యాండు బాజాల మధ్య డ్యాన్సులు చేశారు. ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం కూడా సంబురాల్లో మునిగి తేలింది. మరో వైపు బారామతి నుంచి పోటీ చేసి విజయం సాధించిన సీఎం ఏక్ నాథ్ షిండే కౌంటింగ్ కేంద్రం బయట నృత్యం చేయడం విశేషం.

# పార్లమెంట్‌లో వయనాడ్ గొంతు వినిపించేందుకు ఎదురుచూస్తున్నా..



- వయనాడ్ లో 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక
- వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రియాంక
- పార్లమెంట్ లో వయనాడ్ గొంతుకనవుతానని వ్యాఖ్య

వయనాడ్ లోక్ సభ బైపోల్ లో భారీ విజయాన్ని అందించినందుకు ప్రియాంకా గాంధీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతతో ఉప్పొంగిపోతున్నానంటూ తన ఎక్స్ లో పోస్ట్ చేశారు. పార్లమెంట్ లో వయనాడ్ ప్రజల గొంతుక వినిపించేందుకు

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయం
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- మోదీ నాయకత్వ సత్తాకు నిదర్శనమని వెల్లడి



మహారాష్ట్రలో మహాయుతి (ఎన్డీయే) కూటమి గ్రాండ్ విక్టరీ సాధించడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించి, మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుండడం పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీతో

వివరాలు 2లో..


## తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను గుర్తించే... మహారాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారు

- 5 గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని వెల్లడి
- తెలంగాణలో హామీల విషయంలో మోసం చేశారని విమర్శ
- ఇది మహారాష్ట్రలో తీవ్ర ప్రభావం చూపిందన్న హరీశ్ రావు



వివరాలు 2లో..

## రిచ్చెస్ట్ ప్రాంతీయ పార్టీగా
# బీఆర్ఎస్..




- రిచ్చెస్ట్ రీజినల్ పార్టీగా బీఆర్ఎస్
- గులాబీ పార్టీ ఖాతాలో 1,449 కోట్లు
- సెకండ్ ప్లేస్ లో సమాజ్ వాదీ పార్టీ
- తెలుగుదేశం పార్టీ అకౌంట్ లో 272 కోట్లు
- వైసీపీ వద్ద ఉన్నవి 29 కోట్ల రూపాయలే
- పార్టీల ఆడిట్ రిపోర్టు వెల్లడించిన ఈసీ

భారత దేశంలో రిచ్చెస్ట్ రీజినల్ పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. తమ ఖాతాలో 1,449 కోట్లు ఉన్నాయని పేర్కొంట ఈసీకి ఆ పార్టీ వివరాలను అందించింది. అటు టీడీపీ, వైసీపీ ఖాతాల్లో ఉన్న ముగింపు నిల్వలను కూడా ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. టీడీపీ అకౌండ్‌లో రూ.272 కోట్లు ఉన్నాయి. భారతదేశంలోని ప్రాంతీయ పార్టీల్లో బీఆర్ఎస్ ఖాతాల్లోనే ఎక్కువ డబ్బులు ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పెట్టిన ఖర్చుల

వివరాలు 2లో..

## కేటీఆర్ పై నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ వేసిన సృజన్ రెడ్డి



- అమృత్ టెండర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సృజన్
- శోధ సంస్థతో తనకు సంబంధం లేదని వ్యాఖ్య
- తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని మండిపాటు

వివరాలు 2లో..



## నిమ్స్ హాస్పిటల్‌కు
# కవిత

### గురుకుల విద్యార్థినికి పరామర్శ
### ఆరోగ్య పరిస్థితిపై ఆరా

ఎమ్మెల్సీ కవిత నిమ్స్‌హాస్పిటల్‌కు వెళ్లారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతిగృహంలో ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ స్టూడెంట్లకు క్వాలిటీ

వివరాలు 2లో..

# రిచ్చెస్ట్ ప్రాంతీయ పార్టీగా బీఆర్ఎస్..

- మొదటి పేజి తరువాయి
వివరాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ ఆడిట్ నివేదికను సమర్పించింది. దీన్ని ఎలక్షన్ కమిషన్ తాజాగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఆ నివేదిక ప్రకారం.. బీఆర్ఎస్ ఖాతాల్లో 1,449 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇప్పటివరకు ఒడిశాకు చెందిన బిజూ జనతాదళ్ పార్టీ రూ.625 కోట్ల ముగింపు నిల్వలతో మొదటి స్థానంలో ఉండేది. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ దాన్ని అధిగమించింది. లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమయ్యే నాటికి బీఆర్ఎస్ అకౌంట్లలో రూ.1,519 కోట్లు ఉన్నాయి. ఎన్నికల ప్రకటన వెలువడిన నాటి నుంచి ముగిసేలోపు రూ.47.56 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎన్నికల ప్రచారం, ఇతర కార్యక్రమాలకు రూ.120 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు బీఆర్ఎస్ నివేదికలో వెల్లడించింది.

వివిధ రకాల మాధ్యమాల్లో ప్రచారానికి రూ.10.51 కోట్లు, ప్రచార సామాగ్రికి రూ.34.68 కోట్లు, బహిరంగసభలు, ఊరేగింపులు, ర్యాలీలకు రూ.20.37 కోట్లు, ఇతర ప్రచారానికి రూ.34.39 కోట్లు ఖర్చు చేసినట్లు ఆడిట్ నివేదిక బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఈ ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల అభ్యర్థులకు రూ.95 లక్షల చొప్పున మొత్తం రూ.16.15 కోట్లు నేరుగా చెక్, డీడీ రూపంలో ఇచ్చినట్లు గులాబీ పార్టీ వెల్లడించింది. అభ్యర్థుల నేరచరిత్రపై ప్రకటనల కోసం రూ.73.17 లక్షలు ఖర్చు చేశామని తెలిపింది. ఇక ఇతర రీజనల్ పార్టీల్లో తమిళనాడులోని డీఎంకే ఖాతాలో రూ.338 కోట్లు, సమాజ్‌వాదీకి రూ.340 కోట్లు, టీడీపీ వద్ద రూ.272 కోట్లు, జేడీయూకు రూ.147 కోట్లు, జగన్ పార్టీ వైసీపీ ఖాతాలో రూ.27 కోట్ల ముగింపు నిల్వలు ఉన్నాయి.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు..?

- మొదటి పేజి తరువాయి
సీఎం ఎవరనే అంశంపై స్పందించారు. తానూ ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్టు తెలిపారు. అందరం సమిష్టిగా ఉంటేనే సేఫ్‌గా ఉంటామని దేవేంద్ర ఫడ్నవిస్ కామెంట్ చేశారు. ఇదిలా ఉండగా మరో వైపు బీజేపీ నేతలు మాత్రం దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రి అవుతారని చెబుతున్నారు.

అదే జరగాలంటే బీజేపీకి వచ్చిన సీట్లు అధికార పగ్గాలు చేపట్టేందుకు సరిపోవు. మొత్తం మ్యాజిక్ ఫిగర్ కోసం మరో 20 సీట్లు బీజేపీకి అవసరం అవుతాయి. అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి అధికారం దక్కుతుందా..? ఇప్పటి వరకు సీఎంగా ఉన్న ఏక్ నాథ్ షిండేకు మరో మారు అవకాశం ఇస్తారా..? ఇద్దరినీ కాదని అజిత్ పవార్ కు అధికారం కట్టబెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

## పార్లమెంట్‌లో వయనాడ్ గొంతు వినిపించేందుకు ఎదురుచూస్తున్నా..

- మొదటి పేజి తరువాయి
ఎదురుచూ స్తున్నానని చెప్పారు. కేరళ బైపోల్ లో ప్రియాంకా గాంధీ భారీ విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది . 4 లక్షలకు పైగా మెజారిటీతో బీజేపీ అభ్యర్థిపై గెలిచారు. ఇంకా పూర్తి మెజారిటీపై స్పష్టత రావాల్సి ఉంది.

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి..



క్రిమిసం హారక మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సీఐ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన యానాల గంగాధర్ రెడ్డి (52) మన్సూరాబాద్ డివిజన్ లోని హిమపురి కాలనీలో నివాసం ఉంటు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గత మూడు నెలలుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. గత 10 రోజులుగా బాలానగర్ లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 22 న రాత్రి మన్సూరాబాద్ లోని సాయిబాబా ఆలయానికి వెళ్లి అతను అస్వాల్ మోనోస్టార్ (మోనోక్రోటోఫాస్) 36% ఎస్ ఎల్ ను సేవించాడు. మరుసటి రోజు ఉదయం అటుగా వచ్చిన సమీప బంధువు రాకేష్ రెడ్డి గమనించి కుమారుడు హేమంత్ రెడ్డికి సమాచారం అందించారు. అప్పటికే మృతిచెందినట్లుగా భావించారు. ఈ మేరకు కుమారుడు హేమంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.


## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



యర్రగొండపాలెం లో సైబర్ నేరాలు ,గంజాయి,డ్రగ్స్ దుర్వినియోగం, మహిళలు బాలికలపై నేరాలు,మరియు రోడ్డు ప్రమాదాలు నివారణ పై విద్యార్థులకు శనివారం యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీ ఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎస్ ఐ పి.చౌడయ్య మాట్లాడుతూ చేడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి మి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు.అనంతరం ఆటో లు తనిఖీ చేసి సరైన పత్రాలు ఉండాలి.ప్రతి ఒక్కరూ బైకు నడిపేటప్పుడు హెలిమెంట్ ధరించాలని కోరారు.

## వంకుడోతూ కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్

**పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాలు మేరకు**



కొడకం డ్ల మండలం, పెద్దబాయి తండా గ్రామానికి చెందినా మాజీ ఎంపీటీసీ వాంకుడో త్ ఫుల్ సింగ్ భార్య సత్తమ్మ గారు నిన్న సాయంత్రం యాక్సిడెంట్ అయ్యి మరణిం చగా మృతి దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి నకొడ కండ్ల మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,వారి వెంట పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్ గారు గ్రామ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్ గారు లేకపోతే నాయక్ గారు మంగు నాయక్ గారు కిష్ట నాయక్ గారువివిధ ద గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నీర్మాల సందీప్ ఏకగ్రీవంగా ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలె%శీ%ల పరశురాములు అడ్డగూడూరు మండల ఇంచార్జ్ ఇటికాల అంజయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వెల్దేవి ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నీర్మాల సందీప్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ....నా ఎన్నికకు సహకరించిన పెద్దలకు, నాయకులకు

ముందుగా వందనములు నేను వారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.నా మాదిగ జాతికి గ్రామంలో ఏ ఇబ్బంది వచ్చినా నా సహాయ శక్తుల ముందుండి పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలె%శీ%ల

పరుశరాములు,మండల ఇంచార్జి ఇటికాల అంజయ్య,బోడ సత్తయ్య,బోడ పెద్ద వెంకన్న,బోడ చిన్న వెంకన్న,ఉడుగు మారయ్య,నిర్మల మారయ్య, నిర్మల వెంకటేష్,మిట్టగడుపుల యాదగిరి,ఉడుగు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పైన ఎస్ఈకి వినతి పత్రం ఇచ్చిన మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య

**ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందజేయాలని ఏడిఈ ఏఈని ఆదేశించిన ఎస్ఈ సుధీర్ కుమార్.**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డిఈ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ వినయోగ దారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడ్డగూడూర్ తాజా మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సుధీర్ కుమార్ కు పట్టణ విద్యుత్ సమస్యల పైన వినతి పత్రం అందజేసి మా పట్టణంలో 1983లో విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుండి పాత కరెంటు స్థంబాలు, పాత వైరు, ఇరిగిన పోల్ లు, విధి లో అడ్డంగా ఉన్న పోల్ లు మర్చి నూతనంగా 100 కేవిఏ ట్రాన్సఫర్మర్ లు 4 మంజూరు చేసి పట్టణంలో ప్రతి విద్యుత్ పోల్ కు ఐదు వైర్ లు సుమారుగా 6కిలోమీటర్లు లాగినూతన అడ్డగూడూరు మండల కేంద్రం లో నిత్యం విద్యుత్ అంతరాయం కలగకుండా చేసి అలాగే ఇరిగిన విద్యుత్ స్థంబాల స్థానములో కొత్తవి నాటి, రహదారి మధ్యలో ఉన్న స్థంబాలను పక్కకు జరపాలని పక్కన ఉన్న ఆవాస గ్రామ మంగమ్మ గూడెం లో రెండు 25 కేవిఏ ట్రాన్సఫర్ లు ఏర్పాటు చేసి అక్కడ ఎలాంటి సమస్య లు లేకుండా చేయాలని, లైన్ లు ఆన్ ఆఫ్ ఏబి స్విచ్ లు ఏర్పాటు చేయాలనీ ఎస్ ఈ సుదీర్ కుమార్ కు మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య వివరించడం జరిగింది, వెంటనే అక్కడ ఉన్న మోత్కూర్ ఏడిఈ బాలునాయక్, అడ్డగూడూర్ ఏఈ ఉమాను మీరు మండల కేంద్రానికి వెళ్లి మాజీ సర్పంచ్ తో కలిసి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు, త్వరలోనే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పటం జరిగింది. వెంటనే మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య,ఎస్ ఈ సుధీర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంట లో అంతర్గత రహదారుల సీసీ రోడ్లు నిర్మాణం



నంద్యాల జిల్లా శ్రీశైల మండలం సుండి పెంట లో గత కొన్ని సంవత్సరాల నుండి అంతర్గత రహదారులు లేక తీవ్ర ఇబ్బందులకు లోనవుతుండేవారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత, బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు సుండి పెంట పై దృష్టి సారించి అంతర్గత రహదారులను నిర్మిస్తున్నారని. సుండి పెంట ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సున్నిపెంటలో ప్రతిచోట అంతర్గత రహదారులు వేస్తూ, ప్రధాన రహదారులకు అనుసంధానం చేసి ప్రజలకు మంచి సదుపాయాలు కలిగిస్తున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం తో పాటు అభివృద్ధి కి, ఉద్యోగ కల్పన కి. దృష్టి పెట్టిందని. ఇప్పటికే స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు శ్రీశైలంలో కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, యువతను దృష్టిలో పెట్టుకొని, వారి ఆశలను నెరవేర్చే విధంగా కృషి చేస్తున్నారని. దీపం 2 పథకం కింద, కొన్ని కోట్లమంది పేద ప్రజలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశారని. అన్ని కళాశాలలకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు కళాశాల ఖాతాలలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని. రాష్ట్రవ్యాప్తంగా జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారని. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి. ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. సుండి పెంటలోని కాకుల్ సెంటర్, అంగన్వాడి కేంద్రం దగ్గర సీసీ రోడ్లు వేశారు. టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. ఆధ్వర్యంలో పార్టీ నాయకులు. మరియు కార్యకర్తలు. బెనహర్. సుభాన్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి
పాటు కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కూడా చంద్రబాబు కంగ్రాట్స్ చెప్పారు. ఈ విజయం ఎన్డీఏ పాలనకు, మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమని అభివర్ణించారు.

## వైసీపీకి మరో భారీ షాక్... పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా

వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి ఛైర్మన్ కు పంపించారు. ఆయన కూటమి పార్టీల్లోకి వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో ఆయన చర్చిస్తున్నట్టు సమాచారం. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటికే వైసీపీకి పలువురు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. తాజాగా వెంకటరమణ రాజీనామాతో ఆ పార్టీ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. మరికొందరు నేతలు కూడా వైసీపీకి రాజీనామా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. ఇదే జరిగితే వైసీపీ పరిస్థితి మరింత ఘోరంగా తయారయ్యే అవకాశం ఉంది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీలో మళ్లీ వర్షాలు

ఇటీవల ఏపీలో భారీ వర్షాలు కురవడం తెలిసిందే. తాజాగా రాష్ట్రానికి మరోసారి వర్ష సూచన వెలువడింది. తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ... దక్షిణ బంగాళాఖాతంలోకి ప్రవేశించి ఈ నెల 25న వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. అనంతరం... వాయవ్య దిశగా కదులుతూ తమిళనాడు, శ్రీలంక తీరాలకు చేరువగా వెళుతుందని వివరించింది. దీని ప్రభావంతో ఏపీలో వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## నిమ్స్ హాస్పిటల్‌కు కవిత

- మొదటి పేజి తరువాయి
ఫుడ్అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను గుర్తించే... మహారాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారు

తెలంగాణలో కాంగ్రెస్ చేసిన మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని, అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 5 గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఈ ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందన్నారు. తెలంగాణలో మహిళలకు రూ.2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారని, రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఇవ్వకుండా దోఖా (మోసం) చేశారని, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయలేదని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపాయని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్రలోని ముంబై, షోలాపూర్, పుణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ ఇక్కడ చేసిన మోసాల గురించి మహారాష్ట్రలో చాలా ప్రచారం జరిగిందని తెలిసిపోతోందని పేర్కొన్నారు.

అలాగే, హేమంత్ సోరేన్‌పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీని చీల్చే ప్రయత్నాలను చూసిన ఝార ండ్ ప్రజలు బీజేపీని తిప్పికొట్టారని రాసుకొచ్చారు. బీజేపీ కక్ష సాధింపు విధానాలను ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని పేర్కొన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కేటీఆర్ పై నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ వేసిన సృజన్ రెడ్డి

:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలయింది. ఈ పిటిషన్ ను వ్యాపారవేత్త సృజన్ రెడ్డి వేశారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా తనపై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని సృజన్ రెడ్డి తెలిపారు. 2011లో శోధ కన్ స్ట్రక్షన్స్ ప్రారంభమయిందని... దీనికి ఎండీగా దీప్తిరెడ్డి వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఆ కంపెనీలో తనకు షేర్లు లేవని... తాను కనీసం డెరెక్టర్ గా కూడా లేనని తెలిపారు. ఆ సంస్థతో తనకు లింక్ పెట్టి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్ ను ఏఎంఆర్, శోధ, ఐహెచ్ పీ సంస్థలు జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నాయని సృజన్ రెడ్డి తెలిపారు. కేటీఆర్ చెపుతున్నట్టు జాయింట్ వెంచర్ లో శోధకు 80 శాతం కాకుండా 29 శాతం మాత్రమే వాటా ఉందని చెప్పారు. ఆన్ లైన్లో టెండర్లను పిలిచారని, పారదర్శకంగానే కేటాయింపులు జరిగినప్పటికీ... కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. లీగల్ నోటీసులు ఇచ్చినా కేటీఆర్ తీరు మార్చుకోలేదని... అందుకే క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు.

## రైతు సదస్సును మూడు రోజులు నిర్వహించండి

- మొదటి పేజి తరువాయి
రైతు సదస్సును మూడ్రోజులు నిర్వహించండి

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్‌లో నవంబర్ 30న జరగనున్న రైతు సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇది బహిరంగ సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలా ఉండాలన్నారు. నేడు ఆయన వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించారు.వ్యవసాయంలో వస్తున్న ఆధునాతన సాగు పద్ధతులను, మెలకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు అప్పటికప్పుడు వచ్చి వెళ్లేలా కాకుండా వారికి అవగాహన కల్పించేలా మూడ్రోజుల పాటు సదస్సు నిర్వహించాలన్నారు. అందుకే ఈ స్టాల్స్‌ను 28వ తేదీ నుంచి అందుబాటులో ఉంచాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




నవంబర్ 23 ( సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండలంలో బోనాల గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి లోని బోనాల గ్రామనికి చెందిన మటం దశరథం లబ్ధిదారులకు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అన్నరు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ మండల్,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరుగోజీ నర్సింలు, కిసాన్ సెల్ సిహెచ్ శ్రీనివాస్ పట్టణ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,అమర్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మ రెడ్డి, ఫిషర్ఎన్ సోమా వెంకటేష్,,సినియర్ నాయకులు ఆగమయ్య మహేష్ బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ హాస్పటల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టాలి,

- ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి.
- పి వై ఎల్ నాయకులు ఎం. లక్ష్మణ్.




సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 23,
ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని పి వై ఎల్ నాయకులు ఎం. లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ హాస్పటల్లలో తగినంత మంది సిబ్బంది, టెస్టుల సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను, కార్పొరేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారన్నారు. దీనిని ఆసరా చేసుకుని ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ జిల్లా ఆస్పటల్ అన్నింటిలో ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తో వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక, ఏరియా హాస్పిటల్స్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని, డాక్టర్లు, నర్సులకు రక్షణ కల్పించాలని, ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్ లలో ఫీజుల దోపిడిని అరికట్టాలని, టెస్టులు, మందుల పేరుతో ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలను నియంత్రించాలని, టెస్టుల ధరల సూచీని బోర్డులపై ప్రకటించాలని, అనవసరమైన ఆపరేషన్లను, టెస్టులను చేయడాన్ని నియంత్రించాలని, మెడికల్ మాఫియాని అరికట్టాలని, ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వ నియంత్రణ ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. దేవేందర్, పి. దేవా, వీ. కన్నయ్య, పి. అర్జున్, కే. రాజు, పి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు “సత్యమార్గం” చేయూత.!



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన ఆటల పోటీలకు “సత్యమార్గం సర్వీస్ సొసైటీ” చేయూతగా నిలిచింది. ఆటల పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 350 మంది పైచిలుకు దివ్యాంగులకు సత్యమార్గం సొసైటీ భోజన వసతిని ఏర్పాటు చేసింది. గడిచిన మూడు సంవత్సరాలుగా సత్యమార్గం ఆధ్వర్యంలో దివ్యాంగులకు భోజన సౌకర్యం కల్పిస్తూ ఉండడం విశేషం. ఈ సందర్భంగా “సత్యమార్గం” చైర్మన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ సారధ్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగులకు భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ దివ్యాంగులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలిసి ఆనందం పంచుకున్నారు. ప్రతి సంవత్సరం దివ్యాంగులకు భోజన సౌకర్యం కల్పిస్తున్న సత్యమార్గం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల గడ్డి గుట్ట గ్రామ పంచాయతీ గడ్డిగుట్ట గ్రామంలో మండల నాయకులు బోడ శీను నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ నాయక్ చేతుల మీదన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే “ ప్రజా రగ్ జోళ్ యాత్ర” తొమ్మిది జిల్లాల లో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ ఎనిమిదోవ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదల తో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదే విధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడం లో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచి వేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువుల కు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు
ఈ కార్యక్రమంలో మాలోత్ సురేష్ నాయక్ బోడ రాందాస్ నాయక్ బానోత్ నాగ నాయక్ బోడ నాగేశ్వరావు నాయక్ ధరావత్ సురేష్ నాయక్ బోడ రాంబాబు నాయక్ ధరావత్ అనిల్ నాయక్ గుగులోత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు



సికె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 23,రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరు రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు కలిసినట్లు శనివారం తెలిపారు. మణుగూరు మండలంలో రెడ్డి సంఘం భవన్ కు నిధులు మంజూరు చేయాలని, స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం మర్యాద పూర్వకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శాలువా కప్పి, వ్యవసాయ రంగానికి చిహ్నమైన ఎద్దుల బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండల రెడ్డి సంఘం నాయకులు , ఉడుముల తిరుపతి రెడ్డి, సీరపు గణేష్ రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్మ వెంకటరెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, బంకు శ్రీనివాస రెడ్డి ,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్షం తో వృద్ధురాలు మృతి



నవంబర్ 23 (. సీ కే న్యూస్)చేగుంట : చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో మొట్టు లక్ష్మి, (65) తన ఇంటి నుండి నడుచుకుంటూ వెళ్తుండగా మొట్ట జానీ, (35) తన ఇంటి వెనక పార్కింగ్ చేసిన ట్రాక్టర్ ను తన పొలం వద్దకు తీసుకొని వెళుతుండగా రోడ్డుపైకి ట్రాక్టర్ వస్తున్నాగా అజాగ్రతగా అతను రివర్స్ నడపడం వల్ల తన అమ్మమ్మ కు ట్రాక్టర్ తగిలి కింద పడిపోవడం వల్ల ఆమెకు కుడివైపు తలకు కుడిభాగం వైపు రక్త గాయాలు అయ్యాయి ఆమె చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్ట్మార్ట్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి.

- సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్
- సంయుక్త పిలుపు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయలని సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు సంయుక్తంగా పిలునిచ్చారు. సంజీవరెడ్డి భవన్ లో జరిగిన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల సంయుక్త సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో మహత్తర రైతు పోరాటానికి తలగ్గిన మోడీ న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తానని ఎన్నికల కు ముందు హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇస్తామని నమ్మబలికి రైతులను మోడీ మోసం చేశారన్నారు. గతంతో పోలిస్తే పంటలకు పెట్టుబడి 12 నుండి 15% పెరిగిందన్నారు. కానీ మద్దతు ధర మాత్రం పెరగటం లేదని వారు మాపోయారు. 8 గంటల పని విధానం కై పోరాడి కార్మికులు తెచ్చుకున్న పనిగంటలను 10 గంటలకు మార్చారని , వారికి ఇవ్వవలసిన కనీస వేతనాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. 44 లేబర్ చట్టాలను రద్దుచేసి పెట్టుకుని దారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26000 మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య వైద్యం తదితర ప్రైవేటీకరణను ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజు కనీస వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ప్రొఫైల్ ను చెల్లించాలని వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలన్నారు.
లిఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండివై పాషా , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ తోట రామాంజనేయులు , సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ , బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర శ్రీనివాసరావు , మెరుగు సత్యనారాయణ శ్రీనివాస్, టి యు సి ఐ నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ , ఐఎన్టియుసి పట్టణ నాయకులు సంగయ్య ,వేణు , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# కట్టే సామెల్ లో కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



నవంబర్ 23, (సి కె న్యూస్)చేగుంట : చేగుంట మండలం లో శ్రీ వెంకటేష్వర శాముల్ డిపోలో డైలీ వర్కర్ గా పని చేసుతున్న అనంత సాగర్ గ్రామానికి చెందిన మెండే నర్సిములు (35 ) ఇతను చేగుంట లో డైలీ లేబర్ గా గత 10 సంవత్సరాలుగా పని చేసుతున్నాడు, శనివారం ఉదయం 9:30 గంటలకు ప్రమాదశాత్తు చేతి కి కరెంట్ వైర్ తగలడం కింద పడిపోహినాడు,మెరుగైన చికిత్స నిమిత్తం నర్సింగ్ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయారు, చేగుంట పోలీస్ లు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# కార్యదర్శి రమేష్ ను మావోయిస్టులు హత్య చేయడం దారుణం

ఆర్టిఐ పర్యవేక్షణ రాష్ట్ర అధ్యక్షుడు అనంత చారి



వేములపల్లి సీకే న్యూస్ నవంబర్ 23:ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి పోలీసులతో కుమ్మకై మావోయిస్టు రహస్యలను జెరవేస్తున్నారని నేపముతో మావోయిస్టు దళం సభ్యులు రమేష్ ను గొడ్డలితో నరికి చంపడాన్ని తీవ్రంగా కండిస్తునానని ఆర్టీఐ పర్యవేక్షణ రాష్ట్ర అధ్యక్షుడు నారా బత్తుల అనంత చారి అన్నారు ఈ విదంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల చేతిలో ఘోరంగా హత్య కాబడిన రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తూ నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. రాత్రింబవళ్లు ప్రజల కొరకై కష్టపడే పంచాయతీ కార్యదర్శులకు రక్షణ కరువైందని తరచూ ఏదో ఒక రూపంలో కార్యదర్శిలపై దాడులు జరుగుతున్నా కానీ ప్రభుత్వం వారికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇకనైనా ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన అన్నారు

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి,భద్రాచలం :** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు 18.27 కోట్ల రూపాయల దీపావళి బోనస్.

- ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్
- సీ ఎం డీ ఎన్.బలరామ్ వెల్లడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మరియు ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ ( దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27 వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీ ఎం డీ ఎన్ బలరామ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27 న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## మాల సింహగర్జన మీటింగ్ ను జయప్రదం చేయండి

- జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విస్తృతస్థాయి సమావేశం చర్చి కాంపౌండ్ కమ్యూనిటీ హాల్ నందు జరిగింది.

ఈ సమావేశానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ గోపోజు రమేష్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖు నాడు హైదరాబాద్ పేరేడు గ్రౌండ్ లో జరిగే మాల సింహగర్జన మీటింగ్ ను జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. ఈ సభ సక్సెస్ కావాలంటే ప్రతి గ్రామము నుండి ప్రతి మాల సింహాల వలె కథం దొరుకుతూ చలో హైదరాబాద్ చలోమాల అంటూ కదలాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరో చైర్మన్ పళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసుకున్నటువంటి నియోజకవర్గ కన్వీనర్సు ప్రతి గ్రామానికి వెళ్లి మీటింగ్ కు రావాలని కదిలించే బాధ్యతలు ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1న జరగబోయే మాల సింహగర్జన మీటింగును జయప్రదం చేసుకొనుటకు జిల్లాల వేయబడినటువంటి కో కన్వీనర్ టీం లీడర్స్ విస్తృతంగా గ్రామాలలో తిరిగి ప్రచారం చేస్తూ వాహనాలు మాట్లాడుకునే విధంగా ఎడ్యుకేటెడ్ చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ గోపీనాథ్ రిటైర్డ్ ఆర్డీవో గులగట్టు ఎల్లయ్య గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మోటపోతుల బాబురావు దుంపల రవి నారమళ్ళ వెంకన్న నియోజకవర్గ ఇన్చార్జిలు మూడుసు జాకుబ్ దామల్ల సత్యనారాయణ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు లాయర్ ప్రకాశం దాసరి శ్రీనివాస్ మెట్టు వెంకటేశ్వర్లు వరద నరసింహారావు తురక నాగేశ్వరరావు కొప్పుల లక్ష్మీనరసింహారావు పేరం మల్లయ్య కొరివి భాస్కర్ కొర్లపాటి చిరంజీవి తలారి రాధాకృష్ణ బిందె రమేష్ కుమ్మరి వీరబాబు జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ గాదరి బాబు దారా సంజీవరావు తెలుగమల్ల కాశయ్య నామ ఏసురత్నం గండమల్ల సంగయ్య మీడియా ఇన్చార్జి పాగా యోనాలతోపాటు టీం లీడర్స్ విస్తృతంగా అందరు పాల్గొన్నారు.

## కెసిఆర్ వేసుకున్న చెప్పులే రేవంత్ రెడ్డి వేసుకున్నాడు .

- రాష్ట్రంలో నేటికీ అమలుకాని ఆరు గ్యారంటీలు.
- కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి.
- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**దుమ్ముగూడెంలో కెసిఆర్ దుర్మార్గపు పాలనతోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన వేసుకున్న చెప్పులే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకున్నాడని అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. శనివారం సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల 9వ మహాసభ సిపిఐ (ఎం) అగ్రనేత అమరజీవి సీతారాం ఏచూరి నగర్, సవలం వీరస్వామి ప్రాంగణంలో జరిగింది. ముందుగా పార్టీ జెండాను సిపిఐ (ఎం) పార్టీ సీనియర్ సభ్యురాలు , దుమ్ముగూడెం మాజీ ఎంపీటీసీ మచ్చా కృష్ణ కుమారి ఎగుర వేశారు. అనంతరం అమరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, కొర్స చిలకమ్మ అధ్యక్షతన మండల మహాసభ జరిగింది. ముందుగా కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి కారం పుల్లయ్య చదివి వినిపించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు కార్మికులు, కర్షకులు, రైతు కూలీల హక్కుల కోసమే నిరంతరం పోరాటాలు నిర్వహిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన వాగ్దానాలతో ప్రజలు మోసపోయారన్నారు. ప్రతి మహిళను లక్షాధికారి చేస్తామని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 2 లక్షల 50 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ ఆడ బిడ్డలను మోసం చేసిందన్నారు. ఎటువంటి షరతులు లేకుండా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2 వేల 500 రూపాయలు ఇస్తామని, చేయూత పథకం ద్వారా 4 వేల రూపాయలు అందజేస్తామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మెడలో బోర్డులు వేసి తిరిగారని విమర్శించారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పేరుతో డొక్కు బస్సులను డీలక్స్ బస్సులు గా మార్చి తిప్పుతున్నారని దీనివలన మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయాలంటే అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారని బస్సులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికుల కోసం పోరాడి తెచ్చుకున్న చట్టానికి సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసం లగచర్ల ప్రాంతంలో పేదల భూములను గుంజుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల కోసం వ్యతిరేక చట్టాలు తీసుకువస్తుందన్నారు. ఆనాడు యూపీఏ వన్ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న మీడియం బాబురావు అటవీ హక్కుల చట్టాన్ని 2005 లో తీసుకొచ్చారు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అటవీ పరి రక్షణ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి అటవీ హక్కుల చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల విచిత్రమైన ప్రచారం చేసుకుంటున్నాడని దేవుడు పంపించిన దూతగా తాను ఇక్కడికి వచ్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టు లు ఎప్పుడు పేదల కోసం నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ (ఎం )పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవి కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి, రేపాక శ్రీనివాస్, కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీను బాబు, కొడాలి లోకేష్ బాబు, వాగే ఖాదర్ బాబు, బొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**

విద్య నభ్యసించే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీ మినీ స్టేడియం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలను శనివారం కొత్వాల ఒలింపిక్ జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించాలని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి వున్నా వారికి మానసిక ఉల్లాసం, ఉత్సాహం ఎంతగానో ఉంటుందని కొత్వాల అన్నారు.

నూతనంగా ఎంపికైన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ను సన్మానించిన కొత్వాల

ఇటీవల నూతనంగా ఎంపికైన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, చైర్మన్ కే మహేందర్, సెక్రటరీ ఆర్ రాజేంద్రప్రసాద్, ఇతర సభ్యులను కొత్వాల శాలువా, బొకేల తో సన్మానించారు.

ఈ సందర్భంగా విజేతలకు కొత్వాల మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డై ఎస్ ఓ పరంధామ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సుజాత, ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి, వై వెంకటేశ్వర్లు, ఆర్ రాజేంద్రప్రసాద్, కే మహేందర్, పాల్వంచ బ్రాండ్ అంబేస్డ్ సింధు తపస్వి, అథ్లెటిక్ కోచ్ లు నాగేందర్, మల్లిఖార్జున్, గిరి, ఇందు, కృష్ణ, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు అంతరించి పోకుండా కాపాడాలి.



- తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు అంతరించి పోకుండా కాపాడు కోవడమే కాక పాతకాలం నాటి ఆదివాసి వంటకాలు మర్చిపోకుండా నేటికీ ఆచరించడం చాలా సంతోషకర మని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శనివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రిని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ హౌసింగ్ గెస్ట్ హౌస్ లో స్వాగతం పలికారు. అనంతరం హౌసింగ్ గెస్ట్ హౌస్ లో ఆదివాసి గిరిజన మహిళలు తయారు చేసిన ఆదివాసి వంటకాలను ఆయన తనివితీరా ఆస్వాదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన కుటుంబాలు తాతల కాలం నుండి ఎటువంటి కల్తీ లేని సేంద్రియ ఎరువులతో, వర్షాకాలం పంటల పైనే ఆధారపడి ప్రకృతి వ్యవసాయం చేసుకొని, అడవులలో దొరికే వివిధ ఆకుకూరలు దుంపలు ఫలాలు తిని మంచి ఆరోగ్యంగా ఉండి 100 సంవత్సరాలు పైనే జీవించారని ఆయన అన్నారు. పాత తరం వంటకాలు అంతరించి పోకుండా నేటి గిరిజన మహిళలు అటువంటి వంటకాలు తయారు చేయడం చాలా సంతోషకరమని, త్వరలో ఈ ప్రాంతాన్ని పర్యాటక శాఖగా అభివృద్ధి చేస్తున్నందున ఇటువంటి వంటకాలు వచ్చే టూరిస్టుల కు తనివి తీర ఆస్వాదించేలా అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఎటువంటి మసాలా కారం లేకుండా సహజంగా వండిన మటన్ నాటుకోడి పులుసు ఆకుకూర పప్పు అడవి కాకరకాయ చంచల కూర గంగవాయిల కూర ఎండు చేపల పులుసు బొద్దుకూరా పచ్చి మిరపకాయల పచ్చడి ఘటక అన్నం అంబలి పెసరపప్పు పులగం చేపల పై పెరుగు వైట్ రైస్ పిండి కూర అడవి దుంప మొత్తం అటవీ ప్రాంతంలో పాతకాలపు ఆదివాసి గిరిజనులు చేసుకునే వంటలను మరిపించి నందుకు మహిళలకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, భద్రాచలం, అశ్వరావుపేట శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జారే ఆది నారాయణ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచర్ దత్తత తీసుకోవాలి.

\- జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 23,**

భద్రాచలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎమ్. వెంకటేశ్వర చారి ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు ను ప్రతిరోజు నమోదు చేయాలని, విద్యార్థులందరికీ ఏ పి ఎ ఎ ఆర్ కార్డు జెనరేట్ చేయాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాల ను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థుల ను ప్రతి ఒక్క టీచరు దత్తత తీసుకొని, ఆ లిస్ట్ ను వెంటనే జిల్లా కార్యాలయము నకు పంపించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100% ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన ధర్మోజిగూడెం ఎమ్మార్పీఎస్ యువ నాయకులు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) నవంబర్ 23:**నల్లగొండ లోని ఎన్.జి కళాశాలలో శనివారం మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊదరి శంకర్, ఎమ్ ఎస్ ఎఫ్ మాజీ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, దాసరి గణేష్, వంగూరి సురేష్, దాసరి శ్రీకాంత్, దాసరి శివ, బద్రి మధు, ఊదరి వేణు, దాసరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల లంబాడిల జోలికొస్తే దేనికైనా తెగిస్తాం.......

- లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్
- సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్

సి కె న్యూస్ ప్రతినిధి



హైదరాబాద్ లోనీ సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ హాజరై మాట్లాడారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశాలు,కలెక్టరేట్ వినతులు ఇవ్వాలని గిరిజన సంఘాల నేతలు పిలుపునిచ్చరు హైదరాబాద్ నడిసెంటర్లో త్వరలో లంబాడీల భారీ బహిరంగ సభ చేపడతాం అన్నారు బిడ్డ కట్నం కోసం అల్లుడికి ఇవ్వాల్సిన వాటాలో భాగంగా లంబాడీల భూముల మీద కన్నేసిన రేవంత్ రెడ్డికి రానున్న పంచాయతీ ఎన్నికల్లో పాతరేస్తామని

లంబాడీల భూములు ఏం చేసైనా గుంజుకుంటా అంటే, రెడ్డి %జం% లంబాడీల జనాభా దామాషా ప్రకారం హైదరాబాద్ నడి సెంటర్లో ఎవరు గెలుస్తారో చూద్దాం రా అంటూ సవాల్ చేశారు

లంబాడీల జోలికొస్తే ఊరుకోం హైద్రాబాద్ లోని సోమాజీ గూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశం సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంజీవ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ మాట్లాడుతూ గిరిజన ఓట్లతో గెలిచి గిరిజనుల పై దమనకాండ చేస్తుంటే, అండగా నిలవాల్సిన గిరిజన కాంగ్రెస్ ఎమ్మెల్యే లు రామచంద్రు నాయక్ ,మురళీ నాయక్,ఎంపీ బలరాం నాయక్ పై భీమా నాయక్ మండిపడ్డారు....

లగచర్ల లంబాడి భూముల జోలికొస్తే దేనికైనా తెగిస్తామని, లంబాడీలకు లడాయి కొత్త కాదని చావనైనా చస్తాం గానీ భూములను ఇచ్చే ప్రసక్తే లేదనీ, మొన్న లగచర్ల అధికారుల పై జరిగిన దాడి ఎవరు ఊహించని పరిణామం దానిని ఖండిస్తున్నాం అని, కానీ ఫార్మ కంపెనీ పేరుతో లంబాడీల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా లంబాడీల భూముల జోలికొస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తప్పవని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మిష్టర్ రేవంత్ రెడ్డి మీ బిడ్డ కట్నానికి అల్లుడికి ఇవ్వాల్సిన భూమి, మా లంబాడీల భూములు గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తే తిరుగుబాటు జెండా కొడంగల్ లో ఎగరేస్తాం అని హెచ్చరించారు

లంబాడీల భూములు,లంబాడీల ప్రాణాలు మానాలు అంటే నీకు అంత చులకనగా వుందా ? ఎవడయ్యా నువ్వు మా లంబాడీల భూములు గుంజుకోవడానికీ నీకు ఎవరు ఇచ్చారు ఆ అధికారం అని ఎద్దేవా చేశారు.ఇది వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన నేల అని, పోరాటం మాకు కొత్త కాదు జాగ్రత్త అంటూ హితవు పలికారు.10 సంవత్సరాలు టిఆర్ఎస్ చేయని దోపిడీ కేవలం 10 నెల్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసేసిందని అన్నారు.

కలెక్టర్ మీద దాడి జరగలేదని కలెక్టర్ ఒప్పుకున్నారు, అయిన మీరు లంబాడీల పై కక్ష కట్టి జైలుకి పంపడం అంటే మీ గోతులు మీరే తీసుకుంటున్నారు అని మండిపడ్డారు.అరెస్ట్ చేసి జైలుకు పంపిన బాధితులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలి అని ,లంబాడి బిడ్డలను హింసించిన వారి పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

లంబాడీలకి లడాయి అంటే మామూలు విషయమే అని,భారత దేశంలో ఏ పోలీస్ స్టేషన్ లో వెళ్లిన లంబాడీల పైనే కేసులు ఎక్కువ వున్నాయి, కాబట్టి కేసులు కొత్త కావు తక్షణమే ఫార్మా కంపెనీల పేరుతో లంబాడీల పై అణిచివేతకు ఆపాలి అని తెలిపారు.

లంబాడీలకు 1000 రూపాయలు ఇచ్చి గుడుంబా పోస్తే ఓట్లు వేస్తారు అని ఆరోజు ఎన్నికల సమయంలో కించపరిచావు కానీ అదే లంబాడీలకు గుడుంబా పోస్తే గుడ్డలు కూడా ఉడదీసి తరిమికొడతారు అని రేవంత్ రెడ్డి కి తెలియజేశారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తది అంటే ఏదో అనుకున్నాం అని, మంది కొంపలు ముంచే రాజ్యం వస్తది నా లంబాడీలు ఊహించలేదని అవేదన వ్యక్తం చేసారు......మీరు గనక లంబాడీల జోలికొస్తే, జనాభా దామాషా ప్రకారమే మీ రెడ్ల బలం ఎంతో ? మా మా లంబాడీల బలం ఎంతో ? తేల్చుకుందాం రా అని సవాల్ విసిరారు

ఈ సమావేశంలో అతిరథ మహారథులు పౌర హక్కుల సంఘం నేతలు కార్యదర్శి నారాయణ ,ప్రొఫెసర్ లక్ష్మణ్ , ఓయూ జెఏసి నేత నెహ్రూ నాయక్ , ఆల్ ఇండియా బంజారా సంఘం విష్ణు నాయక్ ,రవి నాయక్ ,కొడంగల్ నియోజకవర్గ నాయకుడు హరి నాయక్ ,సంగారెడ్డి నాయకులు తుకారం రాథోడ్ , ఆర్ రవి నాయక్ , రాజు నాయక్ , శ్రీనివాస్ నాయక్ , లింగన్న, గిరిజన విద్యార్థి, పౌర హక్కుల సంఘం నేతలు పాల్గొని తమ సందేశాన్ని ఇచ్చారు.......

## సిపిఐ (ఎం ) పార్టీ మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,
సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సిపిఐ (ఎం) పార్టీ దుమ్ముగూడెం మండల తొమ్మిదవ మహాసభ పార్టీ అగ్రనేత అమరజీవి సీతారాం ఏచూరి నగర్, సవలం వీరస్వామి ప్రాంగణంలో ఉత్సాహభరితంగా సాగింది. ప్రతి మూడు సంవత్సరాల ఒకసారి మండల మహాసభ నిర్వహించి సభ్యుల ఆమోదం తో మండల కార్యదర్శి తో పాటు కార్యవర్గ సభ్యులను మండల కమిటీని ఎన్నుకుంటారు. 2021 నవంబర్ 22వ తేదీన ములకపాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎనిమిదవ మండల మహాసభలో కారం పుల్లయ్య మొదటిసారి పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తిరిగి తొమ్మిదవ మండల మహా సభలో రెండవసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, కొడాలి లోకేష్ బాబు, వాగే ఖాదర్ బాబు, లమంచి శ్రీనివాసరావు, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటిల తో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో రెండవసారి మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిందని అన్నారు. మండలంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను చేపడతామన్నారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల కమిటీ సభ్యుల సహకారంతో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు...

# భద్రాచలంలో ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి.





- అనంతరం అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,
ఎవరి సిఫార్స్ లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారుల కు మాత్రమే టు బి హెచ్ కే ఇండ్లు అందించాలని సంబంధిత లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ గృహ నిర్మాణ, శాఖ మత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 250 ఇండ్లు పూర్తి అయిన చిన్న చిన్న మరమత్తుల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని 12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పని సరిగా పేద వారైనా గిరిజన లబ్ధిదారుల ను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని టెండర్స్ పూర్తి అయినవి, సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిపోయినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్ మరియు పిఓ ద్వారా అనుమతులు తీసుకొని కరెంటు సమస్యలు గానీ మైనర్ రిపేర్లు ఏమన్నా ఉంటే పనులు ప్రారంభించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే పైకము అందించడం జరుగుతుందని ఆ దిశగా సంబంధిత ఈ ఈ లు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులందరి కీ అందజేయాలని ఆయన అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్న బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయండి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాల మల్లేష్

సి కె న్యూస్ నవంబర్ 23 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
భారతదేశంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేయడానికి బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం అన్ని దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ పేర్కొన్నారు శనివారం వ్యవసాయ కార్మిక సంఘం అనుమకొండ జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి మునిగాల బిక్షపతి అధ్యక్షతన ధర్మ సార్ మండలం పెద్ద పెండ్యాల ఆర్కే ఫంక్షన్ హాల్ లో జరిగిన హన్మకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభ మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు
ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు ఏర్పరచడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరంగా చేసి ఉపాధి అవకాశాలను నిర్వీవయం చేసి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను అమలు ఏర్పరచడంలో అనేక అవరోధాలు కల్పిస్తూ జీతాలను గ్రామీణ ఉపాధి పథకమును నిర్వీర్యం చేస్తూ గ్రామీణ ప్రాంతంలో యువతి యువకులకు ఉపాధిని దూరంగా చేస్తూ దుర్భర పరిస్థితులను కల్పిస్తున్నాయని విమర్శించారు బిజెపి ప్రభుత్వ హయంలో దేశంలో ఆకలి నిరుద్యోగం నిరీక్షరాస్యత లాంటి సామాజిక రుగ్మతులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఇటీవల కాలంలో ప్రపంచ ఆకలి సంచికలో భారతదేశం 105వ




స్థానానికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో దేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే దేశంలో పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలు ఆదివాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు రానున్న కాలంలో పాలకులకు ప్రజా ఋతువుగా మన చర్యలకు వ్యతిరేకంగా బలమైన వ్యవసాయ కార్మిక ఉద్యమాలు తీవ్రంగా చేయాలని కోరారు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ప్రసంగిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదల ప్రజలకు వేల సంఖ్యలో ఉన్నారని వారంతా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారందరినీ పేదల ఇండ్లు ప్రజల చేసి పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మహాసభలలో బికేఎంయు జాతీయ నాయకులు మోత లింగారెడ్డి ఎర్రజెండా ఎగరవేసి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అదారి శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మధ్యల ఎల్లేష్ మునిగల బిక్షపతి గోకుల రాజయ్య బండ్ల రాజమణి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## రోగనిరోధక శక్తి యాక్షన్ ప్లాన్ పై నిర్వహణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 203.డాక్టర్ కే. రామకృష్ణ గారి జిల్లా రోగ నిరోధకశక్తి అధికారి (%ణ×ూ)ా్రష్ణజ% వేఁములకొండలో సందర్శన
జిల్లా రోగ నిరోధకశక్తి అధికారి (%ణ×ూ%) డాక్టర్ కే. రామకృష్ణ, ఈ రోజు %ూఎజ% వేఁములకొండను సందర్శించారు. ఈ సందర్శన రోగ నిరోధకత యోజనను బలపరిచేందుకు మరియు ప్రాంతంలో పిల్లలు మరియు గర్భిణులకు సమయానికి టీకాలు అందించేందుకు చేయబడింది.
ఈ సందర్శనలో, %ూఎజ% వేఁములకొండ వైద్య అధికారి డాక్టర్ ప్రభసిధ్ రోగ నిరోధక శక్తి మైక్రో యాక్షన్ ప్లాన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్లాన్ లో చర్చించిన ముఖ్యాంశాలు:

1. కోల్డ్ చైన్ నిర్వహణ: టీకాలను సరైన విధంగా నిల్వ చేసి, వాటి ప్రభావితత్వాన్ని కాపాడుకోవడం.
2. లబ్ధిదారుల గుర్తింపు: %ూఖీూ, వీ=% మరియు ఇతర వ్యాక్సిన్ నిరోధిత వ్యాధుల (%వూణ%) కోసం 0-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించడం.
3. టీకా షెడ్యూల్: జాతీయ టీకా షెడ్యూల్ ప్రకారం సమయానికి టీకాలు ఇవ్వడం.
4. సిబ్బంది సమన్వయం: %ూూనాూ, ాచీవీ% లు మరియు ఇతర ఆరోగ్య వర్కర్ల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం.
5. సముదాయ అవగాహన: ప్రజల మధ్య టీకాలపై అవగాహన పెంచడం.
6. డేటా నిర్వహణ: టీకాల నిర్వహణపై సరిగా డేటా నమోదు చేయడం మరియు గ్యాప్‌లు గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం.
7. ప్రతికూల సంఘటనల నివేదిక: వ్యాక్సిన్ సంబంధిత ప్రతికూల సంఘటనలను నిర్వహించడం మరియు నివేదించడం.
8. మానిటరింగ్ మరియు మూల్యాంకనం: టీకాల ప్రగతిని ఎప్పటికప్పుడు మానిటర్ చేసి, అవసరమైన సవరణ చర్యలు తీసుకోవడం.

%ణ×ూ% సర్ సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించి, టీకా కవచాన్ని పెంచడంలో సమన్వయాన్ని మరియు సహకారాన్ని కొనసాగించాలని శిక్షణ ఇచ్చారు. %ఎజు దీ%. సత్యనారాయణ గారు కూడా ఈ సమావేశంలో పాల్గొని, కార్యక్రమం యొక్క ప్రభావాన్ని పెంచేందుకు విలువైన సూచనలు ఇచ్చారు.
ఈ సందర్శన రోగ నిరోధకత యోజన యొక్క విజయాన్ని సాధించడానికి మంచి సిద్ధాంతం మరియు సహకారం చాలా అవసరమని పునరుద్ఘాటించింది.
ప్రచురణ ద్వారా:
కుంభం రాజీవన్, %వీూనాూ (వీ)
ణ×ూ% టీమ్ %-% యాదాద్రి

# మోడల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

- ఐఏఎల్ ఆధ్వర్యంలో ఏఐబిఈ మోడల్ పరీక్ష
- హాజరైన 200 మంది న్యాయవాదులు

సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం లీగల్: మోడల్ పరీక్షలను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని ఐఏఎల్ నాయకులు, సీనియర్ న్యాయవాది పెమ్మసాని పట్టాభి కోరారు. మారుతున్న చట్టాలను అధ్యయనం చేయడం ద్వారా కక్షిదారులకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఆలిండియా బార్ ఎగ్జామ్ (ఏఐబిఈ) మోడల్ ప్రవేశ పరీక్షను స్థానిక మానేరు లా కళాశాలలో నిర్వహించారు. మోడల్ ప్రవేశ పరీక్ష ప్రారంభ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పట్టాభి మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఐఏఎల్ -నిర్వహించిన మోడల్ ప్రవేశ పరీక్ష ఎంతో దోహద పడుతుందని ఈ పరీక్ష నిర్వహణ ఎంతో అభినందనీయమని -ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఐఏఎల్ జిల్లా కమిటీకి సూచించారు. ఈనెల 30, డిసెంబర్ ఒకటిన హన్మకొండలో ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని హరిత కాకతీయ హోటల్లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు. 200 మందికి పైగా న్యాయవాదులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐఏఎల్ జిల్లా -అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, ఐఏఎల్ నాయకులు పారుపల్లి అమర్ చందర్, బాగం మాధవరావు, షేక్ నస్రీన్, మేకల నవీన కుమార్, జివి -లక్ష్మి నారాయణ, సతీష్, శివరామకృష్ణ. తోట రామాంజనేయులు, దామోదర్, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. మోడల్ పరీక్షలను సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, న్యాయవాదులు తొండపు -వెంకటేశ్వరరావు. ఐ. వెంకటేశ్వర్లు, బిచ్చాల తిరుమలరావు, మామిడి హన్మంతరావు, గద్దల దిలీప్, దిలీప్ చౌదరి -తదితరులు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఇన్విజిలేటర్లుగా పురుషోత్తం, రమణ, జి. రామారావు, శరత్బాబు, -మన్మథరావు పాల్గొన్నారు.



# నిర్దిష్టమైన కార్యక్రమం కలిగిన పార్టీ సిపిఎం..

- ప్రజా ఉద్యమాల ఇచ్చే చైతన్యం ద్వారా సీట్లు గెలవాలి..
- కాంగ్రెస్ వైఖరి వలనే మూడోసారి బిజెపి గెలిచింది..
- మాజీ ఎంపీ సిపిఎం సీనియర్ నాయకులు మీడియం బాబురావు
- 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 23,**మణుగూరు: భారతదేశంలో నిర్దిష్టమైన కార్యక్రమం కలిగిన పార్టీ సిపిఎం అని ప్రజా ఉద్యమాల ద్వారా వచ్చే చైతన్యం ద్వారానే స్వీట్లు గెలవాలి తప్ప డబ్బు వల్ల ప్రజలను గెలవలేమని మాజీ ఎంపీ సిపిఎం సీనియర్ నాయకులు మీడియం బాబురావు అన్నారు శనివారం సిపిఎం 9వ మండల మహాసభ దొడ్డి నెహ్రూ ఇంటి వద్ద కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి ప్రాంగణంలో దామల్ల వెంకన్న పిట్టల నాగమణి అధ్యక్షతన మహాసభ జరిగింది ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు గడ్డం ముత్తయ్య జండా ఆవిష్కరించారు అనంతరం సీతారాం ఏచూరి కుంజా కృష్ణకుమారి పిట్టల కృష్ణ అమరులకు పూలతో జోహార్లు అర్పించారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతాల పేరుతో దాడులకు దిగుతుందని అన్నారు మతోన్మాదానికి సిపిఎం ఒక్కటే నిలబడి బిజెపి ఓటమికి కారణమైందన్నారు కేవలం 1.9% మాత్రమే ఇండియా కూటమి ఓడిపోయింది అన్నారు కూటమిలో కాంగ్రెస్ బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయలేదన్నారు సిపిఎం ఒక్కటే బిజెపి ఓడించేందుకు పోరాటాలు చేసిందన్నారు రైతులకు వ్యతిరేకంగా మూడు దుర్మార్గపు చట్టాలను తీసుకొచ్చిందన్నారు దీని కారణంగా 750 మంది రైతులు చనిపోయారన్నారు ఎన్నికలలో విస్తృతంగా డబ్బులు ఖర్చు చేసి దేశాన్ని అప్పలపాలు చేసిందన్నారు స్వామినాథన్ కమిషన్ సిపార్సులు అమలు లేదన్నారు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా మార్చాలని అన్నారు జి 19 దేశాల సమావేశాలు నిర్వహించి డబ్బాలు కొట్టుకుంటూ విశ్వగురువుగా ప్రసిద్ధికెక్కిన నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలు తిరుగుతున్న నరేంద్ర మోడీ మణిపూర్ లో ఎందుకు పర్యటించలేదని ప్రశ్నించారు కార్పొరేట్ విధానాలను అనుసరిస్తూ దేశాన్ని నెప్పులపాలు చేస్తుందని బిజెపి విమర్శించారు అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మణుగూరు ప్రాంతంలో పార్టీని వీడినవారు సిపిఎం పార్టీ అయిపోయిందన్న వారు నేడు ఏ ఎక్కడ ఉన్నారు ప్రజలు వారిని తిరస్కరించారని అన్నారు నేడు అన్ని పార్టీల కన్నా సిపిఎం పార్టీ నికార్సైన పార్టీగా ఉండదన్నారు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే ఆందోళనలు ఉద్యమ కార్యక్రమాలలో ప్రజలు పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న గద్దల శ్రీనివాసరావు సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు కొడిశాల రాములు సత్ర పల్లి సాంబశివరావు ఉప్పతల నరసింహారావు మడి నరసింహారావు నంద ఈశ్వరరావు టీవీ ఎమ్ వి ప్రసాద్ అల్లే సుధాకర్ తాటి నరసింహారావు రెంటాల నరసయ్య కుంజా నరసింహారావు కోంద్రు గౌరీ సున్నం మల్లేష్ దొడ్డి నిర్మల తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చర్ల, వాజేడు మండల నాయకులు.

కండువాకప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యే...!!



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ముగ్ధులై భద్రాచలం నియోజకవర్గానికి చెందిన పలు పార్టీలకు చెందిన సుమారు 400 మంది నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

- ఝూర?ండ్ లో ఫలించిన భట్టి వ్యూహం
- జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో జోరు
- పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్



**సి కె న్యూస్ ప్రతినిధి**

కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉప్ప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ...మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఝూర?ండ్ లో తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజకీయ హ్యూహ రచన సైతం ఫలించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు పాలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# కొనసాగుతున్న సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియ..

- సొసైటీ డైరెక్టర్ల చేతుల మీదుగా సభ్యత్వాల పంపిణీ..
- దరఖాస్తుల పరిశీలన, స్క్రూటినీ ప్రక్రియ వేగవంతం..



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:-** స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం లో సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే పరిశీలన పూర్తయిన దరఖాస్తుల స్క్రూట్ ని నిర్వహించి అర్హులైన సీనియర్లకు సభ్యత్వాలు పంపిణీ చేయడం జరిగింది. అందుబాటులో ఉన్న డైరెక్టర్ల చేతుల మీదుగా అర్హులైన జర్నలిస్టులు స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ సభ్యత్వం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సాంబశివరావు , అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మరి కొంతమంది జర్నలిస్టుల దరఖాస్తుల స్కూటీని పూర్తి అయ్యిందని రాబోయే రెండు, మూడు రోజుల్లో మిగిలిన సభ్యత్వాలు కూడా పంపిణీ చేస్తామని సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తెలియపరిచారు..

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో వనభోజనాలు

- నవంబర్ 25 సోమవారం ఖమ్మం చెరుకూరి తోటలో వనభోజనాలు
- నేషనల్ ఫౌండర్అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**సి కె న్యూస్ ప్రతినిధి**

కార్తీకమాస వనభోజనాలను ఖమ్మం జిల్లాలో చెరుకూరి తోటలో నవంబర్ 25వ తారీఖున సోమవారం రోజున ఏర్పాటు చేశారు . సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అందరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు . సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడం ఇది రెండవ సంవత్సరము . మహిళలందరూ తమ ఆనందాలను , సంతోషాలను వ్యక్తం చేసుకుంటూ కలిసిమెలిసి ఉండే అద్భుతమైన రోజు కార్తీక మాస వనభోజనాలు కులాలకతీతంగా , మతాలకతీతంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాయల సంధ్య , అనికా గౌరీ , రణబోతుల ఉమా , కల్వకుంట్ల శాంతి , సిహెచ్ నాగమణి , రేణుక , సరోజిని , రమాదేవి , లక్ష్మి , సంగీత , ఉమా , చెరుకూరి రేణుక , శాంతి తదితరులు పాల్గొన్నారు .

# ధర్మపురం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక.




**సి కె న్యూస్ నవంబర్ 23 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

ధర్మపురం గ్రామంలో శనివారం సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టు 1న గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ ను సుప్రీంకోర్టులో అమలు చేయడం జరిగినది తీర్పు వెలువడిన అర్ధగంట లోపే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది ఎస్సీ వర్గీకరణను తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తాం అంతేకాకుండా ఉద్యోగ నోటిఫికేషన్లను కూడా నిలిపివేసి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని అన్నారు . దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన మొదటి ముఖ్యమంత్రి నేనే అని పేరు తెచ్చుకుంటానని చెప్పి మోసం చేసి వర్గీకరణ ను అమల్ చేయకుండా ఉద్యోగాలను విడుదల చేయడం జరిగినది అందుకు నిరసనగా మందకృష్ణ మాదిగ డిసెంబర్ 21న హైదరాబాదులో ధర్మ యుద్ధ మహాసభను నిర్వహించడం జరుగుతుంది. ఆ సభకు మాదిగలంత పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ను సాధించుకోవాలని అన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సోంపల్లి రణధీర్, అధికార ప్రతినిధి సోంపేట సూరిబాబు ,
ప్రధాన కార్యదర్శి సోంపల్లి మహేందర్,
ఉపాధ్యక్షులుగా సోంపల్లి ప్రవీణ్,
కార్యదర్శి సోంపల్లి సాయికిరణ్,ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులు భైరవపాక అరవింద్ ,అధికార ప్రతినిధి బరిగల అరుణ్, ఉపాధ్యక్షులు భైరపాక అరుణ్ ,ప్రధాన కార్యదర్శి బరిగల వినోద్, ప్రచార కార్యదర్శి మునిగాల శ్రీనాథ్, సహాయ కార్యదర్శి భైరపాక సన్నీ.చిలక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి,కమిటీ మెంబర్స్ భైరపాక ప్రవీణ్, భైరపాక అన్వేష్, బి ప్రశాంత్, బి అశోక్, బి శ్రీను, ప్రశాంత్,తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# మణుగూరు ఏరియా కోల్ ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ల డ్రైవర్లకు క్లీనర్లకు ఐదు వేలు ప్రత్యేక ప్రోత్సాహకం వెంటనే చెల్లించాలి

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేత**



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 23,**మణుగూరు ఏరియా ఓసి -4 నుండి కొండాపురం సీఎస్ పి కి కోల్ ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ల డ్రైవర్లకు క్లీనర్లకు ఐదు వేల రూపాయల ప్రత్యేక ప్రోత్సాహకం బ్యాంకు ఖాతాల్లో కాంట్రాక్టర్ ఇంకా జమ చేయలేదని తగు చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు నాయకులు ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి 4 నుండి. కొండాపురం సి ఎస్ పి కి నిత్యం బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ల డ్రైవర్లకు క్లీనర్లకు ఇటీవల సింగరేణి యాజమాన్యం చెల్లించిన వార్షిక లాభాలలో వాటాను ప్రత్యేక ప్రోత్సాహక నజరానా ఐదువేల రూపాయలు ప్రక్రియ పూర్తయినట్లుగా రెండు నెలల క్రితమే సంబంధిత కాంట్రాక్టర్ కి చెల్లించినట్లుగా మెసేజ్ లు వచ్చాయి కానీ ఇప్పటివరకు డ్రైవర్ల బ్యాంక్ ఖాతాలలో జమకాలేదని దయచేసి డ్రైవర్లకు క్లీనర్లకు ప్రత్యేక ప్రోత్సాహక నజరానా చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు. నల్లా రమేష్, యు శివరామకృష్ణ, తొలెం దుర్గారావు, వాడ సీతారాములు, కర్ని వేణు, రాచకొండ ప్రవీణ్,ఎండి ఇష్తికర్ తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల పై అవగాహన.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలనుసారం డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ సూచన మేరకు శనివారం మండల పరిధిలోని ఏ హెచ్ ఎస్ బొజ్జాయిగూడెం పాఠశాలలో విద్యర్థుల కు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు ధనసరి నాగమణి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ పి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో నడుచుకోవాలని, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు విద్యార్థులకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు మంచి అవగాహన కల్పించిన పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ శాఖ వారు సూచించిన విషయాలను పాటిస్తూ.. చెడు అలవాటుల కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజంలో మంచి పేరు తెచ్చుకొని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నర్సరీలలో గృహాలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలి

- ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వేంకటేశ్వరరావు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 23,**మండలంలోని టి. కొత్తగూడెం, జానంపేట గ్రామపంచాయతీ ల పరిధిలోని గల హరితహార నర్సరీలను శనివారం ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శినిలకు సూచించారు. నర్సరీలలో మట్టిని బ్యాగులో నింపే క్రమాన్ని పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వెంట పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వర రావు ,రహీం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ అవగాహన సదస్సు %థ్రూను% స్కూల్ చేగుంటలో




**నవంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 23-11-2024 శనివారం రోజున లయన్ నాగేష్ పంపాటి జిల్లా గవర్నర్-320%ఐ% ఆదేశాల మేరకు లయన్ డాక్టర్ అనంతరెడ్డి జిల్లా కార్యదర్శి- మధుమేహ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం నాడు %థ్రూను% స్కూల్ చేగుంటలో మధుమేహ అవగాహన సదస్సు మరియు కరపత్ర వితరణ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. అలాగే పిల్లలకు కొన్ని సూచనలు చేయడమైనది అందులో ఉదయం లేవగానే వ్యాయామం నడక మరియు ఆహార అలవాట్లలో నిబంధనలు పాటించాలి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు 484 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రజనకు రామచంద్ర%శీ%, కోశాధికారి న్యాలపల్లి సతీష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ గార్దాస్ మనోహర్, వరిగంటి నాగరాజ్, సభ్యులు సూర్య ప్రకాష్, పులబోయిన నాగరాజ్, శంభుని శ్రీనివాస్, ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, టీచర్స్ వెంకటేష్, సుధాకర్ రెడ్డి, రాధా, రేఖ, పిడి వసుంధర పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు.

- స్వామివారి నిత్య రాబడి రూ.48.61 లక్షలు.





**యాదగిరిగుట్ట, సికే న్యూస్ నవంబర్ 23** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అర్చకులు వేదక్తంగా నిత్య పూజలను నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ అధికంగా ఉంది. కార్తీక మాసం సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.
అనంతరం ఆలయంలో జరిగే సుదర్శన నరసింహ హెూమం, సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం జరిగిన వెండి జోడు మొక్కు సేవలో పాల్గొన్నారు. పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ ఆలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. కొండ కింద కళ్యాణకట్ట పుష్కరిణి సత్యనారాయణ స్వామి వ్రతాలు, పార్కింగ్ ఏరియా లో భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ఆలయ నిత్య రాబడి లో భాగంగా శనివారం రోజున రూ. 48,61,130, ఆదాయం
వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఆలయ అర్చకులు సంపత్ కుమార్ చార్యులు, మురళి కుమార్ చార్యులు, శ్రీకాంత్ చార్యులు, ప్రణీత్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక ప్రధాన కూడలిలో శీనన్న కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**రెవిన్యూ శాఖ మరియు సమాచార మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యం లో విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో అభిమానుల తో మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అద్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,బెల్లంకొండ వాసు దేవరావు ,లాస్య పల్ప్ ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ , ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి , టి పి సి సి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, దాసరి సాంబ,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోనె రేణుక, యువజన నాయకులు ఎస్కే రహీం ఖాన్, శివాల రవికుమార్, చంటి, నగులూరి వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, మాదినేని నాగేశ్వరరావు,మిట్టకంటి మహేష్ రెడ్డి,పగడాల మల్లేష్ రెడ్డి,శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామం సిరిగుండం లో సమగ్ర కుటుంబ సర్వే జరిపిన అధికారులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**దుమ్ముగూడెం మండల పరిధి నారాయణరావు పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామమైన సిరి గుండం గ్రామంలో ఎట్టకేలకు సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే శనివారం చేపట్టారు. వలస ఆదివాసి గ్రామం సిరిగుండం ఛాయా చిత్రం ఆధారంగా తెలంగాణలో లేదని సర్వే అధికారులు కుటుంబ సమగ్ర సర్వే చేయడానికి నిరాకరించారు. దీంతో అమాయక ఆదివాసి గిరిజనులైన ఆ గ్రామస్తులు ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి ఆ ప్రజలతో మాట్లాడి 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకుని ఆ గ్రామంలో నివసిస్తున్న ఆదివాసి ప్రజల నుండి ఆధారాలను సేకరించారు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు గ్రామీణ ఉపాధి పథకం కార్డులు, అంగన్వాడి ద్వారా అందుతున్న పౌష్టికాహారం, తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి అందుతున్న వైద్య సేవలు, తెలంగాణ అటవీ శాఖ అధికారులు ఆ గ్రామం సుమారుగా రెండు కిలో మీటర్లు దూరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు దిమ్మలు, కందకాలు తదితర ఆధారాలతో పాటు ఇటీవలే ఓ పోడు భూమి కేసులు ఆ గ్రామస్తుల పై తెలంగాణ అటవీ శాఖ అధికారులు నమోదు చేసిన కేసు పత్రాలు ఆక్రమణకు గురైన అటవీ భూమి తాలూకు ఛాయా చిత్ర పత్రాలు సేకరించి కోటేశ్వర రావు సిరి గుండం ఆదివాసి ప్రజలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీవో, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు లకు దరఖాస్తు చేసి మా గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే చేపట్టాలని వేడుకున్నారు. సిరిగుండం గ్రామస్తుల వద్ద గల ఆధారాలను పరిశీలించిన అధికారులు సిరి గుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరపాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నారాయణరావు పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామానికి వెళ్లి సిరిగుండం గ్రామాన్ని కూడా సమగ్ర సర్వే జరుగుతామని గ్రామస్తుల కు తెలిపారు. దీంతో శనివారం సమగ్ర కుటుంబ సర్వే జరిపే అధికారులు ఆ గ్రామంలో సందర్శించి కుటుంబాల వివరాలు సేకరించి సర్వే జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సరియం కోటేశ్వరరావు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామస్తుల పోరాటం ఫలించిందని గత 30 సంవత్సరాల క్రితం నుండి సిరిగుండం గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలను సిరిగుండం గ్రామాన్ని సర్వే చేయమని నిరాకరించడం బాధాకర విషయమని సమగ్ర ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించడం తో ఆధారాలు పరిశీలించిన అధికారులు సర్వే జరపడానికి అనుమతి తెలపడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ పి ఓ భద్రాచలం శాసనసభ్యులకు సిరి గుండం ఆదివాసి ప్రజల తరఫున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మడకం నందా, సవలం పుల్లయ్య, మడకం రమేష్, రవ్వ బీమయ్య, ఉయిక రాజు తాటి జోగయ్య లు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**భద్రాచలం విచ్చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. భద్రాచలం పట్టణ ఏఎంసీ కాలనీలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూములు గత ప్రభుత్వం పేదలకు ఇవ్వకుండా పోవటం వలన చాలా మంది పేదలు ఇబ్బంది గురుగుతున్నారు ఇకనైనా ఈ ప్రభుత్వం హయాంలో అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలని మరియు భద్రాచలంలో ఇల్లు ఉన్న వారికే మళ్ళీ డబల్ బెడ్ రూములు మంజూరు చేస్తున్నారని గతంలో కూడా ఇల్లులు ఉన్నవారికి అధికారులు మంజూరు చేశారని ఇప్పుడు అలా కాకుండా పేదవారికి ఇల్లు మంజూరు చెయ్యాలని దాసరి శేఖర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.
ఈ కార్యక్రమంలో శనిగిరి చిట్టిబాబు, రామారావు, కుమార్, రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టాన్ని తప్పుదారి పట్టిస్తున్న వాజేడు మండల ప్రజా పరిషత్ అధికారులు


శ్రీ పౌర సమాచార అధికారి,
మండల ప్రజా పరిషత్, వాజేడు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయము,
మండల ప్రజా పరిషత్ , వాజేడు.
శ్రీయుత డా॰ అమ్మిన శ్రీనివాస రాజు
తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ జూనియర్ కళాశాల వాజేడుగారికి .
తేది:19.11.2024.

లేఖ సంఖ్యA1/RTI/2024

ఆర్యా,

విషయము:- సమాచార హక్కు చట్టం-2005- మండల ప్రజా పరిషత్ వాజేడు-మీరు కోరిన సమాచారము తెలియజేయుట – గురించి.

సందర్భం : మీ యొక్క దరఖాస్తు ముట్టిన తేది:24.10.2024

*******

పై విషయ సందర్భముల ననుసరించి మీకు సమాచారముఈ క్రింది విధముగా జారి చేయనైనది.

శ్రీయుత జిల్లా స్థాయి అధికారుల యొక్క మౌళికదేశానుసారము జూనియర్ లెక్చరర్లను గ్రామ పంచాయతీలకు అవసరమున్నంత మేరకు ప్రతిపాదనలు పై అధికారులకు పంపించగా జిల్లా అధికారులు ఇచ్చిన ఆమోదము మేరకు జూనియర్ లెక్చరర్లను కొందరు ప్రతేక అధికారులుగా కొనసాగుచున్నారు. మిగిలిన జూనియర్ లెక్చరర్లను కావలని తిరస్కరించ లేదు. (ఇంకను అట్టి పదవికి ప్రతేక అధికారులుగా నియామకము చేయుటకు పోస్టులు చేయుటకు ఖాళీ పోస్టులు లేక తీసుకోనబడలేద మండల స్థాయి అధికారి గారు తెలియజేసినందున సమాచారము ఇవ్వనైనది.)

శ్రీ పౌర సమాచార అధికారి,
మండల ప్రజా పరిషత్ , వాజేడు.

దీనిప్రతి శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ , వాజేడు. గారికి, సమాచారార్థము సమర్పించనైనది.

**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ వాజేడు, నవంబరు 23:**

సమాచార హక్కు చట్టం -2005 అనుసరించి ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకమైన సమాచారాన్ని అందించాల్సి ఉంది, అందుకు భిన్నంగా తప్పుడు సమాచారాన్ని అందిస్తూ "నవ్విపోదురు గాక నాకేటి" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు వాజేడు మండల ప్రజా పరిషత్ అధికారులు,

ఇటీవల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తమకు నచ్చిన కొందరు గెజిటెడ్ లెక్చరర్లను, ఎలాంటి సీనియారిటీ నియమాలుపాటించ కుండా అధిక బోధనా భారం కలిగి, సుదూర ప్రాంతాలనుండి వచ్చి పోయే వారిని నియమించుకున్నారు,

దానికి సంబంధించిన వివరణ ఎం,పి,డి,వో,ను కోరగా... కొందరిని నియమించక పోవడానికి గల కారణం వారే మౌఖికంగా వద్దన్నారని ఒకసారి, మరొకసారి , లెక్చరర్స్ కి వర్క్ లోడ్ ఎక్కువగా ఉంటుంది కనుక నియమించలేదని, సమాధానం ఇచ్చారు. దానికి సంబంధించి కళాశాలకు చెందిన సీనియర్ ఉపన్యాసకుడు డా: అమ్మిన శ్రీనివాసరాజు సమాచార హక్కు చట్టం ప్రకారంగా వివరణ కోరారు...

దానికి సమాధానం ఇస్తూ ప్రత్యేక అధికారులుగా నియమించడానికి మండలంలో ఖాళీ గ్రామ పంచాయతీలు లేకపోవడం మూలంగా నియమించలేదని సమాధానం పంపారు,

ఖాళీ గ్రామ పంచాయతీలు లేనప్పుడు మండలంలోని ముగ్గురు అధికారులకు చంద్రుపట్ల, కృష్ణాపురం, అయ్యవారిపేట, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులుగా అదనపు బాధ్యతలు ఎందుకు అప్పగించారో వారికే తెలియాలి,

గెజిటెడ్ స్థాయి ఉద్యోగులపట్లనే పూర్తి వివక్షత చూపిస్తూ ఇష్టానుసారంగా.. నియామకాలు చేపట్టి పూటకో మాట చెబుతున్న ఈ అధికారి.. మండల అభివృద్ధి పనుల్లో.. సామాన్య ప్రజలకు సమన్యాయం ఎంతవరకు చేస్తున్నారు? అని ఉద్యోగులతో పాటు మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇటువంటి ఏకపక్ష పాలనతో ఉన్న అధికారి..

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో మరెన్ని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని మండలాన్ని అస్తవ్యస్తం చేయనున్నారో !!?
అని ఉద్యోగులతో పాటు పలు రాజకీయ నాయకులు మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# క్యాన్సర్ బాధితురాల కు 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన వసుధ ఫౌండేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**భద్రాచలంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన క్యాన్సర్ బాధితురాలు జి. అనూషకు వసుధ ఫౌండేషన్ రూ 10,000/- ఆర్థిక సహాయం అందజేసింది. శనివారం రూ. పదివేల విలువైన చెక్కును వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ అందజేశారు. క్యాన్సర్ బాధితురా లు అనూష వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఆశ్రయించగా ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతిన వెంకటరామరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి రూ. 10,000/- మంజూరు చేశారు. తనకు ఆర్థిక సహాయం అందజేసిన వసుధ ఫౌండేషన్ కు అనూష వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మహారాష్ట్ర లో ఎన్ డి ఎ కూటమి గెలుపు తో పాల్వంచలో బీజేపీ పార్టీ సంబరాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 23,**పాల్వంచ లోని స్థానిక దమ్మపేట సెంటర్ లోని షాప్ ల్లో మరియు ప్రజలకు స్వీట్ లు పంచిన బీజేపీ శ్రేణులు అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు మహారాష్ట్ర లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ డి ఎ కూటమికి ప్రజలు భారీ విజయం అందించినందుకు వారికీ కృతజ్ఞతలు తెలిపినారు. దేశం లోని అన్ని రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు అని అందుకే మహారాష్ట్ర లో కాంగ్రెస్ కూటమి ఎన్ని కుట్రలు పన్నిన ఎన్నో అబద్ధపు ప్రచారాలు చేసిన అవి పట్టించుకోకుండా ప్రజలు ఎన్ డి ఎ కూటమినే గెలిపించారు అని అన్నారు. మోడీ నాయకత్వాన్ని ఈ దేశ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అని భవిష్యత్ లో జరిగే ఎన్నికల్లో కూడ బీజేపీ మరియు ఎన్ డి ఎ కూటమినే ప్రజలు ఆదరిస్తారని అని అన్నారు. మహారాష్ట్రలో కొన్ని పార్టీ లు వల్ల పార్టీ మూల సిద్ధాంతాలు వదిలి కేవలం పదవుల కోసం ప్రాకులాడిన విధానాన్ని ప్రజలు గమనించి తగిన గుణపాఠం చెప్పినారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు నర్సాదాసు, ఎస్సి మోర్చ రాష్ట్ర నాయకులు కటికల రంజిత్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, మహిళ మోర్చ పట్టణ కార్యదర్శి నందిగం వెంకటరమణ, అజ్మీరా రాము, కిట్టు, పువ్వల వినయ్, విజయ్, ప్రభాకర్, సత్యం, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ నిర్ణయమే ఫైనల్
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులను ఇక నుంచి స్మార్ట్ కార్డు ద్వారా ఎంపిక చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీల నిర్ణయమే ఫైనల్ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో శనివారం మంత్రి పర్యటించారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన అక్షర స్కూల్ విద్యార్థులు



**:నర్సంపేట సీకే న్యూస్ ప్రతినిధి**బాలాజీ విద్యాసంస్థలు భాగమైన అక్షర ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నాలుగో తరగతి విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ను శనివారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ లోని అధికారులు నిర్వహిస్తున్న విధులను విద్యార్థులు గమనిస్తూ వాటి వల్ల సమాజానికి కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ భారతీయ తపాల వ్యవస్థలో అతి ముఖ్యమైన విభాగమని ప్రజలు ఉత్తర ప్రత్యుత్తరాలను ( సమాచారాన్ని) మారుమూల గ్రామం నుండి పట్టణాలకు అందజేయడంలో పోస్ట్ మాన్ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పోస్ట్ ఆఫీస్ ప్రతి గ్రామంలో అందుబాటులో ఉందని వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా లేఖలు లేదా ఉత్తరాలు గమ్యస్థానాలకి చేర్చి అందజేయుట ఆర్థిక లావాదేవీలు,డబ్బు పంపే సేవలు, జీవిత బీమా, గ్రామీణ పోస్టల్ జీవిత బీమా, డబ్బు చెల్లింపు పెన్షన్ వంటి మొదలైన విధులను తపాలా కార్యాలయం నిర్వహిస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలిలో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్

- వివిధ ఫ్రూట్స్ వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు



**నర్సంపేట సీకే న్యూస్ ప్రతినిధి**

నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ వేషధారణలో వచ్చి ఆ ఫ్రూట్స్ యొక్క ప్రాముఖ్యత మరియు అందులో లభించే విటమిన్ ల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే లాభాలు దానివల్ల లభించే విటమిన్ ల వల్ల మన ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ తప్పకుండా ప్రతిరోజు ఫ్రూట్స్ తినాలని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ రాధ, ఉపాధ్యాయులు శ్రీలత, చందన, యాస్మిన్, వీణ, పింకీ, శారద, ఉమా, వెన్నెల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర గెలుపుతో గూడూరులో బిజెపి సంబరాలు.

- మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్.



**గూడూరు మహబూబాబాద్ సీకే న్యూస్ ప్రతినిధి**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించి జెండా ఎగరవేసిందని గూడూరు బిజెపి మండల నాయకులు టపాసులు పేర్చి సంబరాలు జరిపారు. బిజెపి గూడూరు మండలాధ్యక్షులు గుండెబోయిన మల్లేష్ మాట్లాడుతూ ప్రజలు బిజెపికి పట్టం కడుతున్నారని తిరుగులేని శక్తిగా బిజెపి ఎదుగుతుందని మల్లేష్ కొనియాడుతూ ప్రాంతీయ పార్టీల కన్నా అధ్వానంగా తయారైన కాంగ్రెస్ పార్టీ దీనమైన పరిస్థితిలో ఉందని మల్లేష్ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. బిజెపి పార్టీపై ప్రజలకు ఎల్లప్పుడూ నమ్మకం ఉందని ప్రజల కోసం మోడీ ఏ రాష్ట్రంలోనైనా విజయకేతనం అందించేందుకు ముందుంటారని మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో మేరెడ్డి సురేందర్, చేల్పూరి శ్రీశైలం, సమ్మెట సుధాకర్, రాసమళ్ళ వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, చేల్పూరి రాజు, నల్లగొండ అనిల్, వెలగం రవి, కోరే.అనిల్, బల్సుకురి సంపత్, పాపాని శ్రీనివాస్, చెంచు నాగేష్ లు పాల్గొన్నారు.

# ఇద్దరు మైనర్లను అరెస్టు..



**ఎల్బీనగర్ సీకే న్యూస్ ప్రతినిధి**నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు మైనర్లను అరెస్టు చేసిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయి నగర్ లోని ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వారు నుండి ఆరు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అందులో రెండు యాక్టివా, ఒకటి యమహా, స్ప్లెండర్, రెండు పల్సర్ వాహనాలను సీజ్ చేసినట్టు వెల్లడించారు. వీటిలో నాలుగు వాహనాలు నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి చెందినవి కాగా రెండు వాహనాలు చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవిగా గుర్తించారు మైనర్లను ఇద్దరిని జువినల్ హోమ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్ డిసిపి సిహెచ్ ప్రవీణ్ కుమార్, ఏసిపి ఏ కృష్ణయ్య, నాగోల్ ఎస్హెచ్ఓ ఏ సూర్య నాయక్, ఎస్సై వి రమేష్, కానిస్టేబుళ్లు కె. సుభాష్, జె. సాయిష్, మహిళా కానిస్టేబుల్ ఎన్. హిమబిందు పాల్గొన్నారు.

## కోతులను పట్టుకోవడానికి 4లక్షల సహాయం అందించిన కొమ్మాలు.

- అభినందనలు తెలిపిన గ్రామస్తులు.



**గూడూరు మహబూబాబాద్ సీకే న్యూస్ ప్రతినిధి**

గూడూరు మండల కేంద్రంలో విచ్చలవిడిగా కోతులు ప్రజలకు నానా ఇబ్బందులకు గురి చేస్తుంటే జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్. కొమ్మాలు తన వంతు కోతులు పట్టడానికి గ్రామపంచాయతీకి 4 లక్షల విరాళం అందించారనీ తెలిపారు. పెద్ద చిన్న తారతమ్యం లేకుండా ప్రజలను ఇష్టం వచ్చిన రీతిలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, గ్రామస్తుల ఇళ్లలోకి చొరబడి సామాగ్రిని నాశనం చేస్తూ విచ్ఛిన్నం చేస్తున్నాయని వాటిని ఎలా నైనా పట్టుకొని గూడూరుకు దూరంగా వదిలి పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ అధ్యక్షులు రాసామల్ల. యాకయ్య, ఎలమందల శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, హెచ్ మనోజ్,నీలం. వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం...

**ఎల్బీనగర్ సీకే న్యూస్ ప్రతినిధి**-హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అదృశ్యమైన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్పేట కు చెందిన ఎదుల అరుణ్ కుమార్ (22) వృత్తి డ్రైవర్ వీత నాలుగు సంవత్సరాల క్రితం పెద్ద అంబర్పేట్ లోని ఎస్బిఐ బ్యాంకులో శాలరీ క్రెడిట్ అయినా అమౌంట్ తెచ్చుకుంటానని చెప్పి రాంనగర్ నుండి అంబర్పేట కు వెళ్ళాడు. అప్పటినుండి అరుణ్ కుమార్ పెద్ద అంబర్పేట్ లోనే ఉంటూ డ్రైవింగ్ పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా అరుణ్ కుమార్ ఫోన్ పనిచేయకపోగా అతని గురించి పెద్ద అంబర్పేట్ నందు వెతకగా ఎటువంటి ఆచూకీ లభించలేదు తన చిన్న కుమారుడు అరుణ్ కుమార్ కనపడడం లేదని తల్లి పేదల లత ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్థానిక ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

- ఇఫ్టూ(శ్రామిక స్పందన) జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ పిలుపు
- ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షతన జరిగిన స్థానిక అమరవీరుల సంస్మరణ సభ




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**నవంబర్1 నుండి 30 వరకు గ్రామగ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా శనివారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక అమరవీరుల సంస్మరణ సభ జరిగింది

2006, సెప్టెంబర్–6న బాలాజీనగర్, మోహన్ రావు కాలనీకి చెందిన బండి రమణక్క(పిఓడబ్ల్యూ–స్త్రీ శక్తి మహిళా సంఘం) మరియు బండి గోపాల్, సెప్టెంబర్–22న పాల్వంచ భూటకపు ఎన్ కౌంటర్లో అడ్డగుట్టకు చెందిన మోజేషన్న(ఇఫ్టూ), 2014, ఏప్రిల్–1 చెన్నాపురం మల్లక్క(పిఓడబ్ల్యూ), 2015, అక్టోబర్–2 వికలాంగుల కాలనీకి చెందిన ఎన్.సుదర్శన్(ప్లాట్ల సాధన పోరాట కమిటీ), 2016, మార్చి–28 నందమూరి నగర్ చెందిన గడిపే కమలక్క(పిఓడబ్ల్యూ) మరియు అడ్డగుట్టకు చెందిన ప్రగతిశీల ఆటో కార్మిక యూనియన్ మైసయ్యల సంస్మరణ సభ జరిగింది. 2024, నవంబర్–23న ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పెర్క సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ, ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్క్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరై ప్రసంగించారు. జవహర్ నగర్ ప్రాంతంలో అమరులు చూపిన దారిలో స్థానిక ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని బడిగే వెంకటేష్ పిలుపునిచ్చారు. మనిషిని మనిషి ప్రేమించే సమాజం కోసం, దోపిడీ, పీడన అణిచివేత, వివక్షత లేని సమసమాజ స్థాపనకోసం ఉద్యమించాలని కోరారు. అనంతరం సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, అమరవీరులకు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, ఆదివాసి ప్రజలపై బస్తర్ ప్రాంతంలో జరుపుతున్న మానవ హననాన్ని వెంటనే ఆపి, కేంద్ర, రాష్ట్ర మిలటరీ, పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, డంపింగ్ యార్డు వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ పలు తీర్మానాలు చేశారు. యమునా, సరిత, రమేష్, కుమ్మరి మైసయ్య తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- రక్తదానం చేసిన నాయకులు



**చౌటుప్పల్. సీకే న్యూస్ ప్రతినిధి**భారత రాష్ట్ర సమితి నాయకులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మునుగోడు నియోజకవర్గ నాయకులు శనివారం చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ మైదానం లో ఆందోజు శంకరా చారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి లు పాల్గొని కేక్ కట్ చేసారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించారు. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు డిల్లిమాధవరెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్వీ యాదయ్య గౌడ్ , స్థానిక మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ తాడురి పరమేష్, మల్లారెడ్డి గూడెం సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్వీ ఇన్చార్జి నలపరాజు రమేష్, తెలంగాణ ఉద్యమనాయకులు శ్రీరాముల నరసింహ, నీళ్ళ లింగుస్వామి, రఘు గౌడ్, చంద్రశేఖర్, స్థానిక యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గొప్ప దార్శనిక నాయకులని,కెసిఅర్ పాలనలో పేద బిడ్డల కు గొప్ప విద్యను, ఉద్యగాలను, అవకాశాలను కల్పించడంలో గొప్ప పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నత పాత్రను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోషించబోతున్నారని అన్నారు. అందోజు శంకరా చారి మాట్లాడుతూ ఆర్ ఎస్పీ కి మునుగోడు ఉపఎన్నిక ద్వారా ప్రత్యేక అనుభందం ఉన్నదని, ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో కెసిఅర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ అసమర్థ పాలనపై క్రియాశీలక ఉద్యమాలను చేయటంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని, త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతతో దిగిపోయి కెసిఅర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. జిల్లా బిఆర్ ఎస్ నాయకులు పూదరీ సైదులు మాట్లాడుతూ రానున్న ప్రభుత్వంలో డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉప ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికై పనిచేస్తారని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచులను, ఎంపీటీసీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నర్రా నిర్మల, పోకల ఎలిజబెత్, వేముడాల రాణి, అంజన్ కుమార్, పుదారు కృష్ణ, చిలకరాజు శివ, నాగేంద్రబాబు, కదారీ సైదులు పాల్గొన్నారు.